# అనధికారికంగా ఇసుక డంప్‌లు నిల్వ ఉంచితే కేసులు తప్పవు : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,నవంబరు 3,ప్రభాతవార్త :** అనధికారికంగా ఇసుక డంప్‌లను నిల్వ ఉంచినా, అక్రమంగా ఇసుక తరలించినా వారిపై కేసులు తప్పవని, కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని విజయవాడ పోలీస్ కమీషనర్ ఎస్‌వి రాజశేఖరబాబు స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఇసుకను సామాన్య ప్రజలకు అందనీకుండా దళారులు అక్రమంగా దారి మళ్ళించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని,అధిక ధరలకు అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు,సామాన్య ప్రజలకు ప్రభుత్వ పాలసీ ప్రకారం ఇసుక అందేలా చూడాలని టాస్క్‌ఫోర్స్,ఎస్‌బి,లా అండ్ ఆర్డర్ అధికారులు,సిబ్బందితో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు 17 చెక్ పోస్టులను ఏర్పాటు చేసామని ఆయన వెల్లడించారు. అంతేకాక ఈ బృందాలతో పాటు సాంకేతికను ఆధారంగా చేసుకుంటూ డ్రోన్ కెమేరాల ద్వారా స్టాక్ యాడ్‌ల వద్ద,చెక్‌పోస్టుల వద్ద సీసీ కెమేరాలు ఏర్పాటు చేసి వాటిని కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేయడం ద్వారా,టిప్పర్లకు ఏర్పాటు చేసిన జిపిఎస్‌లను



కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తుండాలని,సిబ్బందికి తగు సూచనలు, సలహాలను ఆయన అందించారు.అంతేకాక కమాండ్ కంట్రోల్ రూం నుండి పర్యవేక్షిస్తూ ఎక్కడా అక్రమంగా ఇసుక నిల్వ ఉంచకుండా,తరలించకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.

## నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

### -విజయవాడ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,నవంబరు 3,ప్రభాతవార్త:** విజయవాడ నగరపాలక సంస్థకు సంబంధించిన ఫిర్యాదులను ప్రజలు ప్రథమ,జోనల్ కార్యాలయాల్ల నిర్వహించను న్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ధరఖాస్తు చేసుకోవచ్చని కమీషనర్ ధ్యానచంద్ర తెలిపారు. ప్రతి సోమవారం నగరపాలక సంస్థ పరిధిలోని మూడు జోనల్ కార్యాలయాలతో పాటు ప్రథమ కార్యాలయంలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహిస్తున్నామని, ప్రజలు ఉదయం 10 గంటల నుండి తమ ఫిర్యాదులను అందచేయవచ్చని ఆయన పేర్కొన్నారు.



అమరావతి వార్త

# సమస్యల సుడిగుండంలో పత్తి రైతు

**-అధిక వర్షాలకు రంగుమారుతున్న ప్రత్తి పంట**

**-పెట్టుబడి బారెడు అదాయం మూరెడు విలవిల లాడుతున్న రైతులు**

**యద్దపాడు, నవంబర్ 3, ప్రభాతవార్త :** తొలకరి ప్రారంభమై మూడు మాసాలు కావస్తున్నప్పటికీ అశాజనకమైన వర్షాలు పడినప్పటికి సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయని పలు గ్రామాల రైతులు విలవిలలాడుతున్నారు. దానికి తోడు ఒక దాని వెంట మరొకటి వరుసగా అల్పపీడన ద్రోణులు నెలకొని పడిన అధిక వర్షాలకు తొలకరి సమయంలో అశాజనకంగా ఉన్నాతదుపరి వర్షాలకు పంటకు ఇబ్బందులు తప్పటం లేదని అంటున్నారు. ప్రత్తి పంటకు కావలసినంత వర్షపాతం కన్నా సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో అధికమవ్వటంతో పల్లపు ప్రాంతాలలో ఉన్న ప్రత్తి పొలాలు ఎదుగుదల లేక గిడసబారి పోయాయని, ఏపుగా పెరిగిన పొలాలలో పాయలు తొక్కవల్సిన అవసరం వచ్చిందంటున్నారు. పడుతున్న వర్షాలకు పడిన పూత, కాయ రాలిపోవటం తప్ప అది పక్వానికి వచ్చే పరిస్తితులు లేవని, దీనికితోడు మొక 2లతోపాటు కలుపు అధికంగా పెరుగుతుందని, అంతర్ వ్యవసాయ పనులు నిర్వహించే అవకాశాలు లేక ఇబ్బందులు పడవల్సి వచ్చిందని, గత సంవత్సరం కంటే కొంత మేర అశాజనకంగా ఉన్నాయని అనుకుంటే వీటికి తోడు అధిక వర్షాలకు దెబ్బతింటున్నాయని, ఏపుగా పెరగటంతో మొక్కకు ఉన్న క్రింద కాపు సరీగా లేకపోవటంతో తీవ్ర నష్టాలను చవిచూడవల్సి వచ్చిందని,ఇప్పటి వరకు పండిన కూరగాయల పంటలు నట్టేట ముంచాయని, వాటికి పెట్టిన పెట్టుబడులు సైతం రాకపోవటం వల్ల చేతిలో ఉన్న పైసలుసైతం ఖర్చు అయ్యాయని, మరలా అదే దిశగా ప్రత్తి పంట చేరుతున్నదని అంటున్నారు. అరుంగాలం కష్టపడి పండించిన ప్రత్తి పంట చివరకు పురుగులు పీల్చి పిప్పి చేస్తున్నాయని, వీటి కారణంగా కాయలు పరిపక్వతకు రాకముందే దెబ్బతింటున్నాయని, వీటి వల్ల దిగుబడులు సగానికి పైగా పడిపోవటం జరుగుతుందన్నారు. అన్నిటికి ఎదుర్కొని వచ్చిన కొద్దిపాటి కాయలు తడిచిపోవటం వాటిని అరబెట్టిన కాయలు చివరికి పగిలినా అందులోని ప్రత్తి నాణ్యతలేకపోవటం వల్ల అదీను ధరపలకదంటున్నారు, ఖర్చులు ఎక్కువైనాయని, కాని దిగుబడులు లేకపోవటంతో అప్పుల పాల వటం తప్పదంటు న్నారు.. ఏటా వర్షాలు లేక ఇబ్బందులకు గురయ్యే వారమని, నేడు మాత్రం అధిక వర్షాల కు ఇబ్బందులు తప్పటం లేదంటున్నారు. ఉన్నదికాస్తా విత్తనాలు, ఎరువులు, పైమందులు కొనుగోలు చేసి చివరికి అవి చాలక అప్పులుచేసి ఖర్చుచేసినా చివరికి అధిక వర్షాల బారిన పడి ఇబ్బందులు తలెత్తుతున్నా యని, అప్పుల ఊబిలోకి కూరుకు పోతున్న రైతాంగా న్ని ప్రభుత్వం అదుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని, రైతు భరోసాతోపాటు పంట నష్టపోతున్న రైతులకు పంట నష్ట పరిహారం అందేవిధంగా చూడాలని రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు. ఒకేడు అతివృష్టి మరోక ఏడు అనావృష్టితో ఇబ్బందులు పడక తప్పటం లేదని, పంట చేతికి అందుతుందా లేదా అన్న అనుమానాలతోనే వ్యవసాయం చేయటం తప్ప మరొకటి లేదన్నారు. సమయానికి ఏదోరకంగా అప్పుచేసి పొలం చేస్తున్నామని, ఖర్చులుకూడా రాని పరిస్తితులు నెలకొంటున్నాయని, ఖర్చులు అధికమవు తున్నాయి వర్షాలు పడినా పడక పోయినా ఖర్చులలో తేడాఏమి లేదని, పైమందులు, బలం మందులు పెట్టాలంటే ముందు సమయానికి డబ్బులు అందాలని, వాటిని సమకూర్చే లోపే మరలా వర్షాలు అధిక మవ్వటంతో పంటలో ఉన్న కలుపు నివారణకు చర్యలు తీసుకోవటం వంటి వాటి పై దృష్టి సారించవల్సి వస్తుందని రైతులు తెలుపుతున్నారు. ఈ విధంగా వ్యవసాయం చేయా లంటే కష్టంగా ఉన్నదని, చివరికి వ్యవసాయం చేయలేని పరిస్థితులు నెలకొంటున్నాయని అంటున్నారు. ప్రభుత్వాలు రైతులను అదుకోవల్సిన అవసరం ఎంతైనా ఉందని అంటున్నారు.



# పకడ్బందీగా దూరవిద్య పరీక్షలు

### -దూరవిద్య డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు వెల్లడి

### -ఆదివారం పలు పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 3,ప్రభాతవార్త :** వర్సిటీలో నిర్వహిస్తున్న దూరవిద్య పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు వెల్లడించారు.అక్టోబర్ 27నుంచి దూరవిద్య కేంద్రం పరీక్షలు రాష్ట్రవ్యాప్తంగా 114కేంద్రాలో ్ల జరుగుతున్నాయని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక బృందాలు ఆయా పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు.అందులో భాగంగానే డైరెక్టర్ గా తాను తాడికొండలోని బిఎస్ ఎస్‌బి కళాశాల,యూనివర్ ్సటీ ఎదురుగా ఉన్న ప్రబలలక్ష్మీ నారాయణ మెమోరియల్ డిగ్రీ కళాశాల్లో జరుగుతున్నపరీక్షా కేంద్రాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు.కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్ మాట్లాడుతూ పరీక్షల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే



సంబందిత పరీక్షా కేంద్రాలను వెంటనే రద్దు చేస్తామని దూరవిద్య కేంద్రం పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ రామచంద్రన్ హెచ్చరించారు.కరూ ్నలు జిల్లాలో జరుగుతున్న పరీక్షలపై వస్తున్న ఫిర్యాదులను దృష్టిలో పెట్టుకొని విశ్వవిద్యాలయం నుండి ప్రత్యేక స్క్వాడ్ లను ఆదివారం హుటాహుటిన సంబంధిత పరీక్షా కేంద్రాలకు పంపించామన్నారు.అలాగే రీజనల్ కోఆర్డినేటర్లు అబ్జర్వర్ల సాయంతో పరిశీలించి,పరీక్షలను సజావుగా నిర్వహించాలని ఎగ్జామ్ సెంటర్ అధికారులను హెచ్చరించారు.

## వెల్లలూరులో దీక్షాపరులకు సద్ది కార్యక్రమం ప్రారంభం

**గుంటూరు క్రైమ్,నవంబర్ 3,ప్రభాతవార్త :** శ్రీధర్మశాస్త్ర భక్త బృందం ఆధ్వర్యంలో పొన్నూరు నియోజకవర్గంలోని వెల్లలూరు గ్రామంలో దీక్ష స్వీకరించిన స్వాములకు చద్ది కార్యక్రమం ఆదివారం ప్రారంబమైంది.ఈ సందర్భంగా గురుస్వామి తిరుపతయ్యస్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి చద్ది కార్యక్ర మాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమం 41 రోజులు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు,గ్రామ అయ్యప్పలు,తదితరులు పాల్గొన్నారు.



# పల్నాటి వీరారాధనోత్సవాలకు సిద్ధం

**- ఈ నెల 15న కార్తీక పౌర్ణమిన కల్లి పోతురాజుకు పడిగం**

**- అమావాస్య నుంచి ఉత్సవాలు ప్రారంభం**

**కారంపూడి, నవంబరు 3 ప్రభాతవార్త:** పల్నాటి వీరారాధనోత్సవాల నిర్వహణకు వీరాచార పీఠం సిద్ధం చేసింది. ప్రపంచ చరిత్ర కలిగిన పల్నాటి వీరుల ఉత్సవాలను తిలకించేందుకు ఈ ఏడాది అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొననున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని 13 జిల్లాల్లో ఉన్న వీరాచార వంతులు తమ కొణతములు (ఆయుధాలు)



తీసుకొని ఉత్సవవాల్లో పాల్గొని తమ మొక్కుబడులు చెల్లించుకుంటారు. ఈ నెల 15వ తేదీన కార్తీక పౌర్ణమి నాడు వీర్ల దేవాలయంలో ఉన్న కల్లిపోతురాజుకు పడిగం కట్టి ఉత్సవాల ఏర్పాట్లకు సిద్ధం చేస్తారు. ఆచారవంతులకు పీఠాధిపతి పిడుగు తరుణ్ చెన్నకేశవ అయ్యవారు (నిధి మీదకు) కారంపూడి ఉత్సవాలకు రావలసిందిగా ఆహ్వానం పంపుతారు. 30వ తేదీన అమావాస్య నాడు వీర్లదేవాలయంపై ఎర్రజెండా ఎగురవేసి ఉత్సవాలు ప్రారంభిస్తారు. 30వ తేదీ నుంచి 5 రోజులపాటు వీరారాధనోత్సవాలు జరుగుతాయి. 30వ తేదీన రాచగావు డిసెంబరు 1న రాయబారం, 2న మందపోరు, 3న కోడిపోరు, 4న కల్లిపాడు నిర్వహిస్తారు. 900 సంవత్సరాల క్రితం పల్నాటి యుద్ధంలో మృతి చెందిన మృతవీరులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది ఉత్సవాలు జరుగుతాయి. 2వ తేదీన మందపోరు రోజున ఆనాడు బ్రహ్మనాయుడు సమసమాజ స్థాపన కోసం ఏర్పాటు చేసిన చాపకూడు (సహపంక్తి భోజనాలు) ఘనంగా నిర్వహించనున్నారు. కారంపూడిలోని వీర్ల దేవాలయం, చెన్నకేశ స్వామి దేవాలయం, వీర్ల అంకాళమ్మ దేవాలయాలను భక్తులు సందర్శించుకోనున్నారు. దక్షిణ కాశిగా పేర్గాంచిన నాగులేరు (గంగధారి మడుగు)లో ఉన్న చెత్తా, నాచు తొలగించి ఉత్సవాల సమయానికి పూర్తి చేయడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ నేతలు కృషి చేస్తున్నారు. ఉత్సవాల్లో పాల్గొనే ఆచారవంతులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఉండేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. ఉత్సవాలు మరికొద్ది రోజులు మాత్రమే ఉండటంతో ఇప్పటికే జెయింట్‌వీల్స్, కొలంబో తదితర వస్తువులు వీర్ల దేవాలయానికి చేరుకున్నాయి. వీర్ల దేవాలయం ప్రాంగణంలో పిచ్చిచెట్లు తొలగించి, మంచినీరు, పారిశుద్ధ్యంపై పంచాయతీ కార్యదర్శి కసిన్యా నాయక్ ఇప్పటికే ప్రజాప్రతినిధులు, అధికారులతో చర్చించారు.

# గుంటూరు నోవా ఐవిఎఫ్ పెర్టిలిటీ ఆధ్వర్యంలో వాక్‌థాన్

**గుంటూరు విద్య,నవంబర్ 3,ప్రభాతవార్త :** ప్రపంచ సంతాన సాఫల్య దినోత్సవం సందర్భంగా గుంటూరు నోవా ఐవిఎఫ్ పెర్టిలిటీ ఆధ్వర్యంలో సంతాన రాహిత్యంపై అవగాహనకు 5కిమీ వాక్‌థాన్ నిర్వహించారు.ముఖ్యఅతిధిగా పశ్చిమ ఎమ్మెల్యే,వికాస్ ఆస్పత్రి డైరెక్టర్ గల్లా మాధవి జెండా ఊపి వాక్‌థాన్ ప్రారంభించారు.ఇందులో వందమందికి పైగా నర్సింగ్ కళాశాల విద్యార్థినులు,నోవా ఐవిఎఫ్ సిబ్బంది,వైద్యులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.వారంతా 5కిమీ నడిచి సంతాన రాహిత్యంపై సందేశాన్ని అందించాడు.ఈ సమస్య పురుషులు,మహిళల్లో ఎవరికైనా ఉండొచ్చని అందువల్ల ఈ ఆరోగ్య సమస్యపై అవవాదును ఛేధించాలన్నారు.ఈ సందర్భంగా ఐవిఎఫ్ ఫెర ్టిలిటీలో సంతాన సాఫల్య నిపుణురాలు డాక్టర్ పి.వి.నిఖిత మాట్లాడుతూ సంతానరాహిత్యం అనేది కేవలం నగరాలకు మాత్రమే పరిమితమైన సమస్యకాదు, అది గుంటూరు లాంటి పట్టణాల్లో కూడా కనిపిస్తుంది.ఈ సమస్య పురుషులు,మహిళల్లో ఎవరికైనా రావచ్చు,మా కేంద్రానికి వచ్చే మహిళల్లో సుమారు 30శాతం మందికి పిసిఓఎస్ సంబంధిత సంతాన రాహిత్య సమస్య ఉంటుంది.తక్కువ వయస్సు ఉన్నవారిలోబరువు పెరగడం,మొటిమలు, రుతుక్రమం సరిగా లేకపోవడం జట్టురాలడం లాంటివి పిసిఓఎస్ లక్షణాలు .పురుషుల్లో దాదాపు 30శాతం మందికి సంతార రాహిత్య సమస్యలు ఉంటాయి.నిశ్చల జీవనశైలి కారణంగా చాలామంది వ్యాయామం చేయట్లేదు అది పురుషులు,మహిళల సంతాన సాఫల్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.కార్యక్రమంలో వేదికపై గుంటూరు జోసఫ్ నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ మిస్ విక్టోరియా,గుంటూరుకు చెందిన కన్సల్టెంట్ గైనకాలజిస్టు,అబ్స్ట్రీషియన్ డాక్టర్ నూతక్కి సుజాత,గుంటూరులోని పిటల్ మెడిసిన్ స్పెషలిస్టు డాక్టర్ అర్చనలను సత్కరించారు.కార్యక్రమంలో జోసఫ్ నర్సింగ్ కాలేజీ,టిజెపిఎస్ డిగ్రీ కళాశాల,గోరంట్ల సెయింట్ ఆన్స్ కాలేజి విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.గుంటూరులోని నోవా ఐవిఎఫ్ ఫెర్టిలిటి ఒక సమగ్ర సంతాన సాఫల్య చికిత్సా కేంద్రం ఇందులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రయోగశాలలు ఉన్నాయి. సంతానసాఫల్య చికిత్సలను అందించడానికి ఇక్కడ అంతర్జాతీయ ప్రమాణాలు అనుసరిస్తారు.



# ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**నందిగామ నవంబర్ 3 ప్రభాతవార్త:** నందిగామ పట్టణం రైతుపేట శ్రీ భగవాన్ సత్యసాయి నగర్ శ్రీ భగవాన్ సత్యసాయి మందిరం నందు జిల్లా అంధత్వ నివారణే లక్ష్యముగా శంకర్ ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా కమిటీ సభ్యులు భక్తులు మరియు కూటమి నేతలతో కలిసి ప్రారంభించిన శాసనసభ్యులరాలు తంగిరాల సౌమ్య, అనంతరం మాట్లాడుతూ మాట్లాడే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న నానుడి అనాదిగా మనకు తెలిసిన విషయమే పేద సామాన్య ప్రజానీకానికి అత్యంత చేరువగా ఉంటూ దేశవ్యాప్తంగా దేశం నలుమూలల ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతూ ఇలాంటి మరెన్నో ఉచిత వైద్య శిబిరాలను నడుపుతున్న శ్రీ భగవాన్ సత్యసాయికమిటీ వారికి మనస్ఫూర్తిగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శ్రీ భగవాన్ సత్యసాయి బాబా నీలో నుండి దుర్గుణాలను వదిలి నీతో ఉన్న సద్గుణంతో మానవళి అంతటా నీ మానవత్వాన్ని చాటుకోమని తెలియజేశారని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య గుర్తు చేశారు. ఇంతటి మంచి కార్యక్రమానికి ముందుకు విచ్చేసి సేవలను అందిస్తున్న ప్రతి ఒక్కరిని పేరుపేరునా ప్రత్యేకంగా అభినందించారు.



# ముస్లీం మైనార్టీల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కృషిచేస్తుంది : ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు క్రైమ్,నవంబర్ 3,ప్రభాతవార్త :** ఆదివారం రాహుల్‌గాంధీ నగర్‌లోని మజీద్ ఏ షమీం ప్రారంభోత్సవానికి గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ పాల్గొనారు.కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను ఎల్లప్పుడు ముస్లీం మైనార్టీల అభ్యున్నతికి



కృషిచేస్తానని అన్నారు.మజీద్ ఏర్పాటుకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే ముస్లీం మైనార్టీలకు పెద్దపీట వేస్తూ చంద్రన్న మదర్సా నవీన విద్యపథకం ప్రవేశపెట్టి 555 మంది ఉర్దూ విద్యావాలంటీర్లు నియమించేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందని రాష్ట్రవ్యాప్తంగా 185మదర్సాలలో ప్రతి మదర్సాకి ముగ్గురు వాలంటీర్లు ను నియమించి వారికి రూ.30వేలు జీతం అందించనున్నారని తెలిపారు.కార్యక్రమంలో మౌలానా రహంతుల్లా సాబ్,ముజాహిద్,హఫీజ్ అబ్దుల్ ఖాదిర్ సాబ్,హఫీజ్ అబ్దు గఫార్ సాబ్,షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలింపులో ట్రాక్టర్,జెసిబి ఓనర్లకు,డ్రైవర్లకు నోటీసులు : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,నవంబరు 3,ప్రభాతవార్త:** ఇసుక తరలింపును అడ్డుకోడానికి గాను తగు చర్యలు చేపట్టినట్లు సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. ట్రాక్టర్ ఓనర్లకు,జెసిబి ఓనర్లకు,డ్రైవర్లకు నోటీసులు ఇప్పటికే జారీ చేశామన్నారు. రూరల్ పరిధిలో మొత్తం 17 చెక్ పోస్టులను ఏర్పాటు చేసామని, ఈ మూడు నెలల కాలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై 100 వరకు కేసులు నమోదు చేసామన్నారు. 150 వాహనాలను సీజ్ చేసామని,195 మందిని అరెస్ట్ చేసామని తెలిపారు. 2,125 టన్నులు అక్రమంగా తరలిస్తున్న ఇసుకను స్వాధీనం చేసుకొని రెండు లక్షల 18వేల రూపాయల జరిమానాను విధించామని పేర్కొన్నారు. అన్ని గ్రామాలలో ఆటో కాన్వాసింగ్‌లను చేయిస్తున్నామన్నారు.డ్రోన్స్ కెమేరాల ద్వారా పెట్రోలింగ్‌ను నిర్వహించి ఇసుక దంపులను,ఇసుక ట్రాక్టర్ల కదలికలను గుర్తిస్తున్నామని,జిపిఎస్ ట్రాకింగ్‌లను,సిసీ కెమేరాలను కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానించామని ఆయన తెలిపారు.

# జయప్రకాష్ సేవా స్ఫూర్తికి ఘన సత్కారం

**జగ్గయ్యపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** వేడుకల్లో మిగిలిపోతున్న ఆహార పదార్థాలకు నిరుపేద కుటుంబాలకు అందజేస్తూ స్ఫూర్తిదాయక



సేవలు అందిస్తున్న అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాపకులు మహంకాళి జయప్రకాష్‌ను డాక్టర్ ఏపిజె అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు అభినందిస్తూ సత్కరించారు. జగ్గయ్యపేట మండలంలోని బలుసుపాడు శ్రీగురుధామ్ ధర్మక్షేత్రంలో ఆదివారం సత్సంగ ధర్మప్రచార కార్యక్రమంలో భాగంగా గత పదేండ్లుగా వినూత్న సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మహంకాళి జయప్రకాష్, మిత్రబృందంను ప్రశంసిస్తూ గురుదంపతులు వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు ఆత్మీయ సత్కారంచేశారు. ఈసందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ ఎవరైనా వేడుకలు నిర్వహించే సందర్భాల్లో నిరుపేద కుటుంబాల వారి కోసం కూడా వంటలు చేయించి వారి వాడలకు పంపే ధాతృత్వం ప్రదర్శించాలని, మంచి మాటను కూడా నలుగురికి పంచాలని సూచించారు. పెద్దల ఆశీస్సులతో ఇప్పటి వరకు దాదాపు పది లక్షల మందికి పైగా పేదలకు ఈదశాబ్ధ కాలంలో ఆహార పదార్థాల వృధాను నివారిస్తూ తమ మిత్రబృందంతో కలిసి పంపిణీచేసినట్లు జయప్రకాష్ వివరించారు.

# దేవినేని అవినాష్ నేతృత్వంలో వైకాపా బలోపేతం

**ఎ కొండూరు, నవంబరు 3, ప్రభాతవార్త :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్‌టిఆర్ జిల్లా వైసిపి నూతన అధ్యక్షుడిగా దేవినేని అవినాష్‌ను నియమించిన సందర్భంగా విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద శ్రీ శేషసాయి కళ్యాణ వేదికలో ఆదివారం జరిగిన పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలతో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి తిరువూరు నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తరలివెళ్లారు. తిరువూరు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాసు, ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ మాజీ చైర్మన్ నల్లగట్ల సుధారిణి రాష్ట్ర నాయకులు నరెడ్ల వీరారెడ్డి, జిల్లా నాయకులు భూక్యా గనియా నాయక్ జిల్లా వైసిపి బిసి సెల్ ఉపాధ్యక్షుడు బత్తుల వెంకట్ తదితరులు తరలివెళ్ళి నూతన అధ్యక్షుడు అవినాష్‌ను కలుసుకుని శాలువతో సత్కరించి, బొకేలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ సిఎం వైఎస్ జగన్ మాజీ మంత్రి దేవినేని నెహ్రూ కుమారుడు అవినాష్‌ను నియమించడం ప్రస్తుత పరిస్థితుల్లో ఎన్‌టిఆర్ జిల్లాలో వైసిపి బలమైన పార్టీగా ఎదిగి రాబోయే ఎన్నికల్లో ప్రజాభిమానం ద్వారా జిల్లాలో బలోపేతం అత్యధిక స్థానాలు స్థానిక సంస్థల్లో గెలుపొంది పార్టీకి జవసత్వాలు తీసుకురావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే స్వామిదాసు సుధారాణి, వీరారెడ్డి, గనియా వెంకట్ తదితరులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# సొంత నిధులతో రోడ్డు మరమ్మత్తులు

**నందిగామ నవంబర్, 3 ప్రభాతవార్త:** నందిగామ



మండల పరిధిలోని దాములూరు నుండి కూడలి వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు మార్గంలో గుంటలు పడి రాకపోకలు సాగించేందుకు వీలు లేకపోవడం, ఈ రోడ్డులో ప్రయాణించే వాహనాలతో పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో పలు వాహనాల దారులకు ఇబ్బందులకు తలెత్తకుండా ఈనెల నుంచి కార్తీక మాసం ప్రారంభం . ఆయా నందున కూడలి వెళ్లే భక్తులు ఇబ్బంది పడుతున్నారని మా దృష్టిక రావడంతో ఈ పరిస్థితులను గమనించిన స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకుడు నెల్లూరి గోపీనాథ్ మరియు జనసేన పార్టీ నాయకుడు సాధం హనుమంతురావు ఇరువురు చర్చించుకుని వారి సొంత ఖర్చులతో తాత్కాలికంగా గుంతలను సరిచేసి వాహనాలు వెళ్ల విధంగా తాత్కాలికంగే రోడ్ల మరమ్మత్తులు చేయడం జరిగినదని వారు తెలియజేశారు.

# తెదేపా శాశ్వత సభ్యత్వం తీసుకున్న తెలుగు యువత ఉపాధ్యక్షులు 'హసీం బేగ్'

**విజయవాడ,నవంబరు 3,ప్రభాతవార్త:** జిల్లా టిడిపి కార్యాలయంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు హసీం బేగ్ టిడిపి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు. రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర,కృష్ణా జిల్లా టిడిపి పార్టీ అధ్యక్షులు,ఏపిఎస్ఆర్టీసి చైర్మన్ కొనకళ్ళ నారాయణల అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షులు డాక్టర్ హసీం బేగ్‌తో పాటు గొర్రెపాటి శ్రీనివాస్ చంద్,కొల్లు రవీంద్ర కుటుంబ సభ్యులు టిడిపి పార్టీ లక్ష రూపాయల శాశ్వత సభ్యత్వాన్ని తీసుకున్నారు.కార్యక్రమంలో ఆనందంతో సభ్యుల కరతాల ధ్వనులు మిన్నంటాయి. కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని పటిష్టపర్చటమే ప్రధాన లక్ష్యం: వైకాపా నాయకులు

**జగ్గయ్యపేట, నవంబర్ 3, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని పటిష్టపర్చటమే ప్రధాన లక్ష్యంగా ప్రతిఒక్కరూ కృషిచెయ్యాలని జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశంచేశారు. విజయవాడలోని శేషసాయి కళ్యాణ మండపంలో పార్టీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాలతో పార్టీ జిల్లా అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన దేవినేని అవినాష్ ప్రమాణ స్వీకారోత్సవానికి జగ్గయ్యపేట ప్రాంతం నుండి పెద్ద సంఖ్యలో నేతలు తరలివెళ్ళారు. కార్యక్రమంలో తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ పార్టీకి కార్యకర్తలు వెన్నెముక వంటివారని, ప్రతి కార్యకర్తకు విలువనిస్తూ వారికి అండగా నిలుస్తామని, తారతమ్యాలు లేకుండా పార్టీని బలోపేతం చేయటం, రాబోవు రోజుల్లో పార్టీకి పూర్వవైభవం తీసుకురావటం అందరి కర్తవ్యమని అన్నారు. తిరిగి జగన్మోహనరెడ్డి సిఎం కావటం ఖాయమని, కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై పార్టీ రాజీలేని పోరాటం చేయటం తధ్యమని అన్నారు.

# రహదారుల అభివృద్ధి తెదేపా కృషి: ఎమ్మెల్యే యరపతినేని

**గురజాల, నవంబరు 3 ప్రభాతవార్త:** రాష్ట్రంలో రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా ఆదివారం పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలను తారుతో పూడ్చివేసే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ హయాంలో రహదారులు చిన్నాభిన్నమై, గోతుల మయంగా మారి ఎందరో వాహన చోదకులు ప్రాణాలు కోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వంలో అటువంటి సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడుం బిగించారన్నారు. ఇందులో భాగంగా రహదారుల అభివృద్ధి, నూతన రహదారుల ఏర్పాటుకు నిధులు మంజూరు చేశారన్నారు. గురజాల నియోజకవర్గ పరిధిలో రహదారుల నిర్మాణాలకు రూ. 1.50 కోట్లు మంజూరయ్యాయని, పనులు చేపట్టామని తెలిపారు. గుంతలు లేని రహదారులు లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు కృషి చేస్తున్నారన్నారు.

పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని..



గురజాల పట్టణంలోని శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి దేవస్థాన కళ్యాణ మండపం వద్ద నవులూరు పరంధామయ్య, సీతమ్మ జ్ఞాపకార్థం ఏషియన్ వాస్కులర్ హాస్పిటల్స్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ఉచిత రక్తనాళాల వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే యరపతినేని ప్రారంభించారు. అనంతరం పాతపాటేశ్వరి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. దేవాలయ ప్రాంగణంలో మెప్మా ఆధ్వర్యాన పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల స్టాల్స్ మెప్మా బజారును ఎమ్మెల్యే యరపతినేని సందర్శించారు. పలు ఉత్పత్తులను కొనుగోలు చేశారు. అలాగే వాగ్దేవి కళాశాల పక్కన నూతనంగా నిర్మిస్తున్న శ్రీఅయ్యప్పస్వామి దేవాలయ స్థలంలో నిర్మించిన అన్న ప్రసాద వితరణ షెడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం మాలధారులకు సద్దిని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పులుకూరి కాంతారావు, మండల అధ్యక్షుడు జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, టీడీపీ కౌన్సిలర్ పుల్లయ్య, యాగంటి శ్రీను, కొట్టె శ్రీను, టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు పోటు నాగేశ్వరరావు, యేచూరి శ్రీనివాసరావు, ఆకుల పిచ్చయ్య గుప్తా, జనసేన నియోజకవర్గ నేతలు కటకం అంకారావు, పసుమతి మని, అయ్యప్పస్వామి బృందం గోవర్ధన్, చిత్రాల సుబ్బారావు, ఎంపీపీ హనుమంతురావు, కిషోర్, ఆతుకూరు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు అభినందనీయం

### -ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్



**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొనేందుకు గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని జడవల్లి గ్రామంలో ఆదివారం అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ అంబేద్కర్ స్ఫూర్తిదాయకమన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, ఆయన రచించిన రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంబేద్కర్ ఆలోచనా విధానం ప్రకారం ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందన్నారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా గ్రామస్తులందరికీ ఆయన స్ఫూర్తిగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బండ్లమూడి బాబూరావు, మాదల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, పఠాన్ అహ్మద్‌ఖాన్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకాపా నేతలు ఇకనైనా కళ్లకు గంతలు విప్పుకోవాలి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**నాదెండ్ల, నవంబర్3,ప్రభాతవార్త:** వైకాపా నేతలు వారి కళ్లకు కట్టుకున్న నీలి గంతలు విప్పుకుంటే రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, వ్యాప్తంగా 13,327 గ్రామ పంచాయితీలలో రూ 4,500 కోట్లతో 30 వేలకు పైగా అభివృద్ధి పనులు జరుగుతున్నా వారి కంటికి అభివృద్ధి



సంక్షేమాలు కనిపిస్తాయని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు చురకలు వేశారు. జగన్, సజ్జలనుంచి చాలామంది వైకాపా నేతలు పదేపదే తమకు అలవాటైన తప్పుడు ప్రచారాలతోనే నెట్టుకురావాలని చూస్తున్నారని ఎద్దేవా చేశారు. మండలంలోని జంగాలపల్లి, తూబాడు గ్రామాలలో ఆదివారం పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. తూబాడు గ్రామంలో రూ15లక్షలతో నిర్మించే సిసి రహదారులు, డ్రైన్లకు, జంగాలపల్లి గ్రామంలో సిసి రహదారులు, డ్రైన్ల నిర్మాణాలకు భూమిపూజ చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్ర కనిపించకపోవడం విడ్డూరంగా ఉందని ప్రత్తిపాటి అన్నారు. పైగా ఇంకా వైకాపా హయంలోనే ఉన్నామను కొని నేరాలు, అరాచకాలు అంటూ పెడబొబ్బలు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పల్లెపండుగ, మరోవైపు రోడ్లపై గుంతలు పూడ్చడం వంటి కార్యక్రమాల ద్వారా సంక్రాంతి నాటికి రాష్ట్రం రూపురేఖలు మార్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కంకణం కట్టుకొని పనిచేస్తున్నార న్నారు. కళ్లుండి అవి చూడలేని వైకాపా నేతలందరూ ఇకనైనా తీరు మార్చుకోవాలని, లేదంటే ప్రజలే వారిని గ్రామాలలో తిరగనివ్వరని, వారిని తరిమికొట్టే రోజులు త్వరలో వస్తాయన్నారు.

# జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలకు చింతాయపాలెం విద్యార్థులు

**బాపట్ల, నవంబర్3,ప్రభాతవార్త:** 68వ ఎస్ఎస్ జీఎఫ్ ఐ రాష్ట్ర స్థాయి పోటీలకు అక్టోబర్ 26



నుంచి 29 వరకు విజయవాడలో నిర్వహించిన పోటీలలో చింతాయపాలెం విద్యార్థులు అండర్14 బాలుర విభాగంలో పెట్టు చిన్న అయ్యప్ప రెడ్డి సైక్లింగ్ పోటీలలో మూడవ ప్లేస్,ట్రాక్ సైకిల్ వన్ కిలోమీటర్ లో మూడవ ప్లేస్‌లో విజయం సాధించారు. అండర్ 17బాలుర విభాగంలో కుంచాల భవాని శంకర్ రెడ్డి 20కే ఎం రోడ్డు ఈవెంట్లో బంగారు పతకం కైవసం చేసుకుని డిసెంబర్ 3నుంచి 5వరకు జార్ఖండ్ రాష్ట్రం రాంచీలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోట వెంకటరాజు పిడిఎం గోపి తెలియజేశారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి,ఉద్యోగ కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యం : తెదేపా నేతలు

**వినుకొండ,నవంబర్3,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వినుకొండ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు పంచుమర్తి భూపతిరావు



అన్నారు. పట్టణంలోని స్థూపం సెంటర్ నందు ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ ఓటరు నమోదు కేంద్రాన్ని ఆయన ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల నుంచి ఎమ్మెల్సీ ఓటు నమోదు దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్‌కు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు ఎంతో కృషి చేసు_న్నారన్నారు. కూటమి బలపర్చిన ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని అందులో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరు ఈ నెల 6వ తేదీలోగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# సిఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా

### -మంగళగిరి పట్టణంలో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

### -లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి అందజేసిన టిడిపి నాయకులు

**మంగళగిరి,నవంబర్ 3,ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెకు క్లను ఆదివారం టిడిపి నాయకులు స్వయంగా లబ్దిదారుల ఇళ్ళకు వెళ్ళి అందజేశారు.పట్టణంలోని 29వ వార్డుకు చెందిన కమ్మెల పాములుకు రూ.1.80లక్షలు,బ్యాంకుకాలనీ కి చెందిన టోలేటి



విజయభాస్కర్‌కు రూ.84,928లు,12వ వార్డుకు చెందిన బత్తుల రాణికి రూ.67,646లు అందజేశారు.ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు రావడానికి కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు మాజేటి వేణుగోపాల కృష్ణ శ్రేష్టి మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిసు_ందన్నారు.కార్యక్రమంలో 30వ వార్డు అధ్యక్షులు బైరుబోయిన శివశంకర్,గుంటూరు పార్లమెంట్ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ ఖాదర్‌వలి,నియోజకవర్గ జనసేన మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ సుభాని,పట్టణ మైనార్ట సెల్ ఉపాధ్యక్షులు షేక్ సమీరా,పట్టణ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి నాగయ్య,పట్టణ తెలుగు యువత ఉపాధ్యక్షులు టి.అనురాగ్,వల్లభనేని భార్గవ్,ఒక్కలగడ్డ కిషోర్ కుమార్,గొల్లపూడి సాయి,కాకర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వాలి

### -రైతుసంఘం నాయకులు రాము డిమాండ్

**ఈపూరు,నవంబర్3,ప్రభాతవార్త:** నకిలీ విత్తనాల వల్ల పంట నష్టం జరిగిన రైతులకు పరిహారం చెల్లించాలని ఏపీ రైతు సంఘం నాయకులు ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు వల్ల పంట నష్టం జరిగిన మండలంలోని ఊడిజర్ల గ్రామాన్ని రైతు సంఘం నాయకులు రాము తదితరులు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా పంట పొలాలు పరిశీలించి రైతులు తీవ్రంగా నష్టపోయారని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు అరికట్టడంలో అధికారులు శ్రద్ధ చూపడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో రైతులు మాతకుంట సాయిరెడ్డి, రామిరెడ్డి, మూలె ఏడుకొండలరెడ్డి, శివయ్య, పెద్దిరెడ్డి, ఈదయ్య, కాశిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేయండి

### -ఎమ్మెల్యే నరేంద్రకుమార్‌కు వినతి

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆటోనగర్ కార్మికుల చిరకాల వాంఛ అయిన ఆటోనగర్ ఏర్పాటుకు కృషి చేయాలని ఆటోనగర్ కార్మికులు, యూనియన్ నాయకులు ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌ను కోరారు. స్థానిక జీబీసి రోడ్డులో గ్యార్మీ పండుగ సందర్భంగా జరిగిన జెండా ఊరేగింపు, అన్న సంతర్పణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నరేంద్రకుమార్‌ను ఆటో యూనియన్ నాయకులు పై విధంగా కోరారు. ముస్లింలు గ్యార్మీ పండుగ సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు, అన్న సంతర్పణలు నిర్వహించడం మంచి పరిణామమన్నారు. ఆటోనగర్ ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలను పరిశీలించి పరిష్కరించే దిశగా ఆలోచన చేస్తానని నరేంద్రకుమార్ చెప్పారు. ఆటోనగర్ యూనియన్ నాయకులు నరేంద్రకుమార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉస్మాన్ మేస్త్రీ, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, లాడెన్, పఠాన్ అహ్మద్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్ తదితరులున్నారు.



# కార్యనిర్వహణాధికారిగా వెంకట అమర్నాథ్

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవాలయం ఇన్‌చార్జి కార్యనిర్వహణాధికారిగా గద్దె వెంకట అమర్నాథ్ ఆదివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈయన తెనాలి శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఇక్కడి దేవాలయంలో పూర్తి అదనపు బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి బాధ్యతలు స్వీకరించిన అమర్నాథ్ మాట్లాడుతూ దేవాలయం అభివృద్ధికి శక్తివంచన లేకుండా పనిచేస్తానన్నారు. ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు వచ్చి దేవాలయం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోరారు. బాధ్యతలు స్వీకరించిన అమర్నాథ్ దేవాలయం అర్చకులతో, సిబ్బందితో వేర్వేరుగా సమావేశం అయ్యారు. దేవాలయానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకొన్నారు. గతంలో సిబ్బంది ఏ విధంగా ఉన్నారన్న విషయాన్ని పక్కన పెడితే ఇప్పటి నుంచి మాత్రం నిబంధనల ప్రకారం నడుచుకోవాల్సిందేనన్నారు. భక్తుల పట్ల మర్యాద, మన్నన కలిగి ఉండాలన్నారు. భగవంతునికి, భక్తునికి మధ్య అనుసంధాన కర్తగా వ్యవహరిస్తున్న అర్చకస్వాములు అంకిత భావంతో పనిచేసి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చేవిధంగా వ్యవహరించాలన్నారు. సిబ్బంది కూడా భక్తుల పట్ల మర్యాదగా ఉంటూ భక్తుల మనోభావాలకు అనుగుణంగా నడుచుకొనేవిధంగా పనిచేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించబోమని హెచ్చరించారు.



# మెగా డిఎస్సీ ఉచిత శిక్షణకు 10న స్క్రీనింగ్ టెస్ట్

**గుంటూరు విద్య,నవంబర్ 3,ప్రభాతవార్త :** మెగా డిఎస్సీకి హాజరయ్యే ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు సాంఘీక సంక్షేమ శాఖ ఏర్పాట్లు చేసింది.ఇప్పటికే 13వేల మందికిపైగా అభ్యర్థులు జ్ఞానభూమి వెబ్‌సైట్ ద్వారా ఉచిత శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారు.శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్నవారికి నవంబర్ 3న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించాలని సాంఘీక సంక్షేమ శాఖ భావించింది.అయితే దానికనుగుణంగా ఏర్పాట్లుపూర్తి కాకపోవడంతో ఈనెల 10కి వాయిదా వేసింది,ఆరోజు జరిగే టెస్ట్‌లో అభ్యర్థులను ఎంపికచేస్తుంది.రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 3స్టడీ సర్కిళ్ళతోపాటు ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల ద్వారా కూడా ఉచిత శిక్షణ అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసింది.ఏ జిల్లా పరిధిలో అభ్యర్థులు వారి సొంత గ్రామాల్లోని కోచింగ్ సెంటర్లలో రెసిడెన్షియల్ శిక్షణ పొందే అవకాశం కల్పించింది.స్క్రీనింగ్ టెస్ట ఆన్‌లైన్ విధానంలోనే జరుగుతుందని అధికారులు తెలిపారు.ఈ టెస్ట్‌లో విజయం సాధించిన సుమారు 5వేల మందికి పైగా అభ్యర్థులను ఎంపిక చేసివారికి 3నెలలపాటు రెసిడెన్షియల్‌తో కూడిన శిక్షణను అందించనుంది.

# వాలంటీర్స్ సేవలను కొనసాగించాలి

### -వాలంటీర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి జంగాల చైతన్య

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** ప్రపంచాన్నే కుదిపేసిన కరోనా సమయంలో



వాలంటీర్స్ చేసిన సేవలు మరువలేనివని, అలాంటి వాలంటీర్ వ్యవస్థను ప్రస్తుత కూటమి ప్రభుత్వం కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాలంటీర్స్ అసోసియేషన్ కార్యదర్శి జంగాల చైతన్య డిమాండ్ చేశారు. కరోనా కష్టకాలంలో వాలంటీర్స్ చేసిన సేవలను ప్రపంచం మొత్తం గుర్తించడం జరిగిందన్నారు. ఎన్నికల సమయంలో ముఖ్య మంత్రి నారాచంద్రబాబు నాయుడు కూడా వాలంటీర్ వ్యవస్థను కొనసాగిస్తామని, వారికి రూ.5వేల నుంచి రూ.10వేలు ఇస్తామని కూడా వాగ్దానం చేయడం జరిగిందన్నారు. అయితే అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం వాలంటీర్ వ్యవస్థను పక్కన పడేసిందన్నారు. వాలంటీర్ల విషయంలో కూటమి ప్రభుత్వ ధోరణి ఎలా ఉందంటే ఏరా దాటాక తెప్ప తగలేసనట్లుగా ఉందన్నారు. వాలంటీర్స్ వ్యవస్థను కొనసాగించడంతోపాటు గత మూడు నెలలుగా పెండింగ్‌లో వున్న జీతాలను తక్షణమే చెల్లించాలని కోరారు. సమావేశంలో వాలంటీర్స్ అసోసియేషన్ నాయకులు గద్దె వెంకట భవానిప్రసాద్, శ్రీకాకుళం మోహనకృష్ణ, పంచుమర్తి పోతురాజు, ఆరేటి రామారావు తదితరులు వాలంటీర్స్ వ్యవస్థ గురించి, ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం గురించి మాట్లాడారు.

# రాష్ట్ర నెట్‌బాల్ క్రీడా జట్టుకు వేదపాఠశాల విద్యార్థి దేవ విజయరాజ్ ఎంపిక

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** రాష్ట్ర నెట్‌బాల్ క్రీడాజట్టుకు పట్టణంలోని వేదపాఠశాలలో 9వతరగతి చదువుతున్న విద్యార్థి పి దేవ విజయరాజు ఎంపికయ్యారు. గుంటూరు జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన అండర్ 17 విభాగంలో నెట్‌బాల్ జట్టుకు ఈ విద్యార్థి ఎంపికయ్యారు. కాగా పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ విద్యార్థిని పాఠశాల అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలలో రాణిస్తున్న విద్యార్థులను అభినందిస్తూ, క్రీడాశక్తి అనేది పుట్టుకతోనే ఒక కళ అని, వాటిలో రాణించడం అనేది విద్యార్థుల యొక్క ఆసక్తి, తల్లిదండ్రుల ప్రోత్సాహం, ఉపాధ్యాయుల తోడ్పాటు, సమిష్టికృషి వల్లేసాధ్యమవుతుందన్నారు. విద్యార్థి దేవ విజయరాజ్‌ను పాఠశాల ఇన్‌చార్జి శ్రీలక్ష్మి, ఆపరేషన్ హెడ్ జోసఫ్, ఇన్‌చార్జి టీనా, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



# విద్యార్థులను చితకబాదిన ఎస్సీహాస్టల్ కమాటి

**గుంటూరు విద్య,నవంబర్ 3,ప్రభాతవార్త :** పెదనందిపాడు సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహంలో విద్యార్థులను చితకబాదిన పొరుగు సేవల విభాగం కమాటీ షేక్ అబ్దుల్ వహాబ్‌ను విధుల నుంచి తొలగిస్తూ తక్షణ చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా సాంఘీక సంక్షేమ సాధికారిత డిప్యూటీ డైరెక్టర్ డి.మధుసూదన్‌రావు తెలిపారు.దీపావళి పండుగకు ఇంటికి వెళ్ళిన ఇద్దరు విద్యార్థులను వారి తల్లి పండుగ తర్వాత హస్టల్‌కు తీసుకొచ్చి వదలి పెట్టి వెళుతున్న సందర్భంలో పిల్లలు మేము కూడా ఇంటికి వస్తాం అంటూ మారం చేశారు.దీనితో తల్లి అక్కడే ఉన్న కమాటిని కాస్త సర్దిచెప్పండి అంటూ పిల్లలను ఆయనకు అప్పగించింది.కమాటీ నిగ్రహం కోల్పోయి పిల్లలను చితకబాదాడు.అక్కడే ఉన్న తల్లి సంఘటనను చూసి నిర్ఘాంత పోయింది.గాయపడిన పిల్లలను తీసుకొని తల్లి స్థానికంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్ళింది.వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు.విషయం తెలుసుకున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు విషయాన్ని జిల్లా కలెక్టర్‌కు ఫోన్ ద్వారా తెలియజేసి కమాటీపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.దీనితో జిల్లా కలెక్టర్ గుంటూరు జిల్లా సాంఘీక సంక్షేమాఖ డిప్యూటీ డైరెక్టర్‌కు ఫోన్ చేసి విషయం పై ఆరా తీయగా,డిప్యూటీ డైరెక్టర్ తెనాలి సహాయ సంక్షేమ శాఖ అధికారిని ప్రాథమిక విచారణ నిమిత్తం హాస్టల్‌కు పంపి విషయం తెలుసుకున్నారు.ప్రాథమిక విచారణలో కమాటి పిల్లలను చితకబాదిన విషయం నిజమేనని తెలియడంతో కమాటీని తక్షణం విధుల నుంచి డిప్యూటీ డైరెక్టర్ డి.మధుసూదనరావు సస్పెండ్ చేశారు.ఇతర వసతి గృహాల యందు మరే ఇతర సంఘటనలు చోటుచేసుకోకండా సహాయ సంక్షేమశాఖ అధికారులకు,వసతి గృహ సంక్షేమ అధికారులకు విద్యార్థుల సంరక్షణపై తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా ఆదేశాలు జారీ చేశామని డిప్యూటీ డైరెక్టర్ డి,మధుసూదన్‌రావు పేర్కొన్నారు.

# ప్రత్తిపాటిని మర్యాదపూర్వకంగా కలిసిన గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నూతన సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ గా గణపవరం గ్రామానికి చెందిన డాక్టర్ రమణ యశస్వీ నియమితులయ్యారు. ఆదివారం ఆయన మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ యశస్వీని ప్రత్తిపాటి తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమణ యశస్వీ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఇచ్చిన భాధ్యతను నిరుపేదలకు ఉపయోగపడేలా మరీ ముఖ్యంగా పేల ప్రజలు ఎవరు వచ్చినా ఎటువంటి ఇబ్బంది లేకుండా వైద్య సహయ సహకారాలు అందచేసేలా చూస్తానన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తోట రాజారమేష్, టిడిపి నాయకులు కంచర్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు ఎమ్మెల్సీ ఓటు నమోదు

**చిలకలూరిపేటటౌన్,నవంబర్3,ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్‌టిసి డిపోకు చెందిన ఎంప్లాయిస్ యూనియన్ నాయకులకు ఆదివారం ఎమ్మెల్సీ ఓటు నమోదును స్థానిక టిడిపి నాయకులు ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో చేయించారు. పట్టభద్రుల ఓటు నమోదు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర



ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ కరిముల్లా, నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు రాములనాయక్, అద్దంకి వరప్రసాద్, యం సుబ్బారావు, టిడిపి నాయకులు షేక్ అజారుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్ధ మనోహరంగా దర్శనమిచ్చిన శివలిగం

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** పట్టణంలోని బ్రాహ్మణ బజారు శ్రీ శంకర మఠంలో వేంచేసియున్న స్వామివారి భక్తులకు ముగ్ధ మనోహరంగా దర్శనమిస్తున్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం దేవాలయం కుంకుమ, చందన లేపితంగా లింగాన్ని అలంకరించారు. ఈ అలంకరణ భక్తులకు కనువిందు చేస్తుంది. ఈ అలంకరణలో స్వామివారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు పోటీ పడ్డారు. ముందుగా పేర్లు నమోదు చేసుకొన్నవారి గోత్రామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్రాహ్మణ మహాసభ అధ్యక్ష, పూర్వాధ్యక్షులు గణపవరపు రామశాస్త్రి, పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్‌ల నేతృత్వంలో కమిటి సభ్యులు భక్తులకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు తీర్థ ప్రసాద వినియోగం జరిగింది.



# హైందవ శంఖారావం బహిరంగ సభ సన్నాహక సమావేశం

**గుంటూరు విద్య,నవంబర్ 3,ప్రభాతవార్త :** జనవరి 5వ తేదిన విజయవాడలో హైందవ శంఖారావం భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు విశ్వహిందూ పరిషత్ ప్రకటించింది.దీనికి సంబంధించి సన్నాహక సమావేశం ఆదివారం గుంటూరు టిజేపిఎస్ కళాశాల్లో జరిగింది.కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రచారక్ విజయాదిత్య,జిల్లా కన్వీనర్ వంగా జనార్ధన్ రెడ్డి,మాధవరెడ్డి,గోపికృష్ణ వివిధ క్షేత్రాల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం బహిరంగ సభ కరపత్రం ఆవిష్కరించారు.కార్యక్రమంలో పలువురు హిందూ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచికల్లు బుగ్గవాగు ఆధునికీకరణకు కలిసికట్టుగా కృషి

-గురజాలఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి





**రెంటచింతల, నవంబరు 3 ప్రభాతవార్త:** పల్నాటి సిగలో సిరుల మాగాణిగా పేరుగాంచి మంచికల్లు బుగ్గవాగు రిజర్వాయర్ నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి రెండు జిల్లాల అన్నదాతలకు అటు సాగునీరు ఇటు తాగు నీరిచ్చేందుకు చంద్రబాబు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని అదే గ్రామానికి చెందిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిలు చెప్పారు. గొట్టిముక్కల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యేలు యరపతినేని, జూలకంటి మాట్లాడుతూ గుంటూరు, ప్రకాశం జిల్లాల వరప్రదాయినిలాంటి ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమాచారం సీఎం చంద్రబాబు వద్ద ఉందన్నారు. బుగ్గవాగు ఆధునికీకరణపై శనివారం జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ప్రకటన చేయడంతో రైతాంగం ఆశలు చిగురించాయని పలువురు పేరొన్కన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్లో 3.463 టీఎంసీల కన్నా ఎక్కువ నీరు నిల్వ చేసే అవకాశం లేదని, పూడిక పేరుకుపోవమే అందుకు ప్రధాన కారణమన్నారు. రిజర్వాయర్ సామర్థ్యాన్ని 6 టీఎంసీలకు పెంచే విధంగా నివేదిక తయారు చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యేలు అధికారపార్టీకి చెందడంతోపాటు సీఎంగా చంద్రబాబు ఉండటంతో అన్నదాతలు పెట్టుకున్న ఆశలుఫలించేలా ఉన్నాయి. ఒకరకంగా నీటి సామర్థ్యం పెంపు అంశంలో ఇద్దరు ఎమ్మెల్యేలకు రైతన్నలు జీవితాంతం రుణపడి ఉంటారనడంలో ఎలాంటి సందేహం లేదు. స్వతహాగా అన్నదాతల బిడ్డలైన ఎమ్మెల్యేలు బుగ్గవాగు రిజర్వాయర్ విషయంలో వేగంగా పావులు కదపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## నాటుసారా స్వాధీనం

**వెల్దుర్తి, నవంబరు 3 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కుంకుడుచెట్టు పెంటతండాలో ఎస్సై సమంధర్‌వలి దాడులు చేసి పులిచెర్ల గజ్జబయన్న నుంచి నాటుసారా తయారీకి సిద్ధం ఉన్న 200 లీటర్ల ఊటను ధ్వంసం చేయడమే కాకుండా 30 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే గుండ్లపాడు గ్రామంలోని రామ్మోహన్ వద్ద 15 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని అతనికి సంబంధించిన బట్టీ వద్ద తయారీకి సిద్ధంగా ఉన్న బెల్లంఊటను పారబోసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా నాటుసారా తయారీకి పాల్పడితే చట్టపరమైన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. నాటుసారా తయారీ కోసం వినియోగించే బెల్లాన్ని అమ్మితే వారిపై కూడా చర్యలు ఉంటాయని తెలిపారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకోనని వారి పట్ల కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు.

## ఆధ్యాత్మిక వేళ అన్నదానంతో సేవ

**రెంటచింతల, నవంబరు 3 ప్రభాతవార్త:** కాలానికి అనుగుణంగా మార్పులు సహజమే అయినా.. సంప్రదాయాలను అందిపుచ్చుకోవడంలో భక్తజనం ముందుంటున్నారని, ప్రధానంగా ఆధ్యాత్మిక పరమైన అంశాల్లో మంచి మార్పులు వస్తుండగా చాలాచోట్ల మానవసేవే మాధవసేవ అనే సూక్తిని అనుసరిస్తున్నారని టెయిల్‌పాండ్ విద్యుత్తు ప్రాజెక్టు ఎస్ఈ కె.వెంకటరమణ కొనియాడారు. కార్తీక



మాసాన్ని పురస్కరించుకొని కృష్ణానది ఒడ్డున గల సత్రశాలలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో రెండోరోజైన ఆదివారం తెదేపా నేత బోడపాటి రామకృష్ణ కోటేశ్వరి దంపతులు 810 మందికి అన్నదానం చేశారు. వారిని ప్రత్యేకంగా ఎస్ఈ అభినందించారు. ఆలయ ఈఓ రామిరెడ్డి మాట్లాడుతూ ఆలయంలో కార్తీకమాసంలో అన్న సంతర్పణ చేస్తున్నామన్నారు. దాతల సహకారంతో చేపట్టిన ఈ అన్నదానం విజయవంతంగా నడుస్తుండటం పట్ల ఆనందాన్ని వ్యక్తిం చేశారు. కార్యక్రమంలో గొట్టం శ్రీనివాసరెడ్డి, ప్రభురాజ్, నీలం మల్లయ్య, లింగయ్య, శివయ్య, వివిధ మాలలు ధరించిన స్వాములు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రేణుల మధ్య ఐక్యత కోసం సమన్వయ కమిటీ ఏర్పాటు

- ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



**రెంటచింతల, నవంబరు 3 ప్రభాతవార్త:** తెదేపా శ్రేణుల మధ్య ఐక్యత కోసం మండల స్థాయిలో సమన్వయ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మండల నేతలతో మాట్లాడుతూ గడచిన ఎన్నికల్లో అందరూ సమన్వయంతో శ్రేణులు పనిచేశాయన్నారు. గత ప్రభుత్వంలో తెదేపా నేతలను ఏడిపించినోళ్లు చట్టం నుంచి తప్పించుకోలేరని ఇదే విషయాన్ని ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ శనివారం పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. అందరూ సమన్వయంతో వ్యవహరించడం వల్లనే భారీ మెజార్టీ రావడంతోపాటు ఎమ్మెల్యేగా అసెంబ్లీ మెట్లు ఎక్కగలిగామన్నారు. ఎవరినీ మరచిపోయేది లేదని పార్టీలో ఒకరు ఎక్కువ, మరొకరు తక్కువ అనేది ఉండదన్నారు. రేషన్ డీలర్ల కేటాయింపునకు సంబంధించి ఒకరి మీద మరొకరు చెప్పుకోకుండా వ్యవహరించాలని సున్నితంగా హెచ్చరించారు. ఒకరికి ఒకటి వస్తే ఇంకొకరు మరోటి ఇస్తామన్నారు. ఒక గ్రామం వ్యవహారంలో మరొకరు జోక్యం చేసుకోవద్దని అధికారుల వద్దకు వెళ్లి ఫలానా వారికి పని చేయవద్దని ఎమ్మెల్యే చెప్పారని తన పేరు వాడుకోవడం బాగోలేదన్నారు. శ్రేణులు ఈ విషయాన్ని గమనించాలన్నారు.

## సీఎం సహాయనిధి పేద రోగులకు ఓ వరం: సర్పంచ్ మందలపు విజయలక్ష్మి

**రెంటచింతల, నవంబరు 3 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరయ్యే నిధులు పేద రోగులకు సాంత్వన చేకూర్చుతుందని పాలువాయి గ్రామ సర్పంచ్ మందలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి చెప్పారు. ఆదివారం గ్రామానికి చెందిన యరమాను లింగయ్యకు మంజూరైన రూ.35,524 చెక్కును అందజేశారు. ఇటీవల లింగయ్య భార్య లక్ష్మమ్మ కిడ్నీ వ్యాధిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈకార్యక్రమంలో మందలపు హనిమిరెడ్డి, సొసైటీ మాజీ ఛైర్మన్ టి.కోటిరెడ్డి, పాశం రామకోటిరెడ్డి, దేరంగుల చిన్నోడు, కొంగర సాంబయ్య తదితరులు ఉన్నారు.

## ఉచిత కంప్యూటర్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

**మాచర్ల, నవంబరు 3 ప్రభాతవార్త:** స్వామి వివేకానంద స్ఫూర్తితో శ్రీరామకృష్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిరుపేద, నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభిస్తున్నట్లు సేవా సమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కంప్యూటర్ బేసిక్స్‌ను 30 రోజులు నిపుణుల చేత శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి ఉ.10 గంటల వరకు శ్రీశైలం రోడ్డులోని స్వామి వివేకానంద సేవాశ్రమంలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పదో తరగతి పాస్ లేదా ఫెయిల్ అయినవారు కూడా సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. వివరాలకు 9440006813 నంబర్లో సంప్రదించవచ్చని గోవిందరెడ్డి తెలిపారు.

## పాఠశాల విద్యార్థులకు ఇన్నోవేషన్ వర్క్‌షాప్

**గుంటూరు విద్య,నవంబర్ 3,ప్రభాతవార్త :** విద్యార్థులు ఆవిష్కర్తలుగా రూపొందేందుకు, పాఠశాల స్థాయి నుండి వినూత్న ఆలోచనలతో కూడిన ప్రయోగాత్మక పరిశోధనలు చేయాలని ఆర్‌వీఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్,



డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు.స్థానిక చౌడవరంలోని ఆర్‌వీఆర్ జేసి ఇంజనీరింగ్ కళాశాల్లో ఆర్‌వీఆర్ జేసి స్టెప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ఆంధ్రాస్ నెక్స్ట్ జెన్ ఎంటర్‌ప్రెన్యూర్ : బూట్ క్యాంపు ఫర్ స్కూల్ స్టూడెంట్స్"పేరుతో నిర్వహించిన ఇన్నోవేషన్ వర్క్‌షాప్ కార్యక్రమంలో గుంటూరు నగరానికి చెందిన కెఎల్‌పి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు భారీ సంఖ్యలోపాల్గొని,కళాశాల్లోని ఐటిబిఐ సెంటర్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా స్టార్టప్‌ల ఏర్పాటుకు,నూతన ఆవిష్కరణలకు గల స్మార్ట్ ఐడియా,ప్రోటోటైప్,ఇన్నోవేషన్లలోని వివిధ దశల ప్రక్రియలను గురించి వివరించి అనేక పరిశోధనలకు ఐటిబిఐ సెంటర్లో అందుబాటులో ఉన్న వివిధ యంత్రాలను వాటి పనితీరును,వాటి ద్వారా ఉత్పత్తియ్యే పరికరాలను గురించి నిపుణులు విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థుల్లోని నైపుణ్యాన్ని వెలికి తీసి,వారిని ప్రోత్సహించేందుకు టెక్నికల్ క్విజ్‌ను నిర్వహించి,అందులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్,అకడమిక్ అండ్ ఆర్ అండ్ డి డైరెక్టర్ డాక్టర్ కె.రవీంద్ర,కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు,ఐటిబిఐ ప్రిన్సిపాల్ ఆఫ్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఎం.వి.పి. చంద్రశేఖర్,ఐటిబిఐ సీఈఓ డాక్టర్ మహేంద్రవర్మ,కో-ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ ఎస్.రాధికా, ఇంక్యుబేషన్ మేనేజర్ డాక్టర్ కె.శోభా,కెఎల్‌పి పబ్లిక్‌స్కూల్ వైస్‌ప్రిన్సిపాల్ క్షమిత పాల్గొన్నారు.

## వచ్చే ఏడాదినుంచి నవంబర్ 1న ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం నిర్వహించాలి

**గుంటూరు కల్చరల్,నవంబర్ 3,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నాటినుండి నవంబర్ 1వ తేదీ అంటే ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవంగా తెలుగు ప్రజలు మనసుల్లో నిలిచిపోయిందని,ఆ ఆనవాయి తిని కొనసాగిస్తూ వచ్చే ఏడాది నుంచైనా నవంబర్1వ తేదినే ఆంధ్రరాష్ట్రావతరణ దినోత్సవంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.అమరజీవి పొట్టిశ్రీరాములు త్యాగ ఫలితంగా 1956నవంబర్ 1న ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందని,మన రాష్ట్రం నుంచి తెలంగాణా విడిపోయినా మన రాష్ట్రంపేరు ఆంధ్రప్రదేశ్ గానే కొనసాగిస్తున్నాం కాబట్టి నవంబర్ 1వ తేదినే ఉత్సవం నిర్వహించడం సబబుగా ఉంటుందని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

## రామప్ప దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**మాచర్ల, నవంబరు 3 ప్రభాతవార్త:** పట్టణ సమీపంలోని రామప్ప దేవాలయంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు పూలమాలలు, దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వెంట



మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, యనముల కేశవరెడ్డి, కజ్జం సైదయ్య, కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్‌కుమార్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత స్వచ్ఛందసేవా సంస్థ శాఖ విస్తరణ అభినందనీయం

-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** సమాజాభ్యుదయమే ప్రధాన ధ్యేయంగా



పనిచేస్తున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొన్నూరులో కూడా తమ శాఖను విస్తరింపచేయడం అభినందనీయమని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. స్థానిక నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పొన్నూరుశాఖ కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న నరేంద్రకుమార్ మాట్లాడారు. ప్రభుత్వంతోపాటు సంస్థలు కూడా ముందుకు వచ్చి సమాజంలో ఉన్న రుగ్మతలను రూపుమాపేందుకు ప్రయత్నించడం శుభసూచకమన్నారు. మానవత స్వచ్ఛంద సంస్థ సేవలను విస్తరింపచేయాలన్నారు. సంస్థ జిల్లా ఛైర్మన్ పావులూరి రమేష్ పొన్నూరు కమిటి సభ్యులు ప్రకటించారు. పొన్నూరు శాఖాధ్యక్షులుగా బోడపాటి రామారావు, ఉపాధ్యక్షుడుగా లియాఖత్, కార్యదర్శిగా నన్నపనేని బాలకృష్ణ, సహాయ కార్యదర్శిగా యరసాని వెంకటేశ్వర్లు, కోశాధికారిగా ఎన్‌వి రమణ, మహిళా ప్రతినిధిగా వై.విజయలక్ష్మి, డైరెక్టర్లుగా పాములపాటి రవీంద్ర, కొత్తమాసు రామకృష్ణ, షేక్ యాసిన్‌బాబా, గోగినేని రాధాకృష్ణ, పావులూరి సాంబశివరావు, రామినేని కిషోర్‌లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక ఛైర్మన్ ఎన్.రామచంద్రారెడ్డి నూతన సభ్యులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాదల వెంకటేశ్వరరావు, ఆకుల సాంబశివరావు, నన్నపనేని రఘునాథ్, సూరినేని ఆంజనేయులునాయుడు, మహిళా నాయకులు పరాశరం రంగవల్లి, జి.కృష్ణకుమారి, బి.శబలాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కుంకలగుంట వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వనభోజనాల పండుగ

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** పట్టణంలో ఆదివారం కుంకలగుంట వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వనభోజనాలవేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ గజ్జెల బ్రహ్మారెడ్డి, గౌరవ సలహాదారు కొల్లి బ్రహ్మయ్య, కమిటి సభ్యులు అత్తులూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మహబూబ్ సుభాని, అర్వపల్లి హరనాథ్, ఎంపిటీసీ బ్రహ్మారెడ్డి, అర్వపల్లి నరసింహారావు, వీరహారనాథ్‌బాబు, జిలానీ, మస్తాన్, ప్రదీప్‌లు పాల్గొని నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ అసోసియేషన్ 15వ కుంకులగుంట పండుగ వేడుకలు నిర్వహించేందుకు సహకారం అందించిన వారికి అభినందనలు తెలిపారు.



పట్టణంలో స్థిర నివాసంఏర్పారుచుకున్న కుంకలగుంట వాసులు గ్రామ ఐక్యతను చాటుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని పేర్కొన్నారు. కుల, మత, రాజకీయలకు అతీతంగా నిర్వహించే ఈ పండుగ జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు, మహిళలకు ప్రత్యేక పోటీలునిర్వహించారు. అదే విధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించారు. అదే విధంగా గ్రామ విశ్రాంత ఉద్యోగాలకు ఘన సన్మానం చేసారు.

## నియోజకవర్గంలో పర్యటించిన ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

**నరసరావుపేట టౌన్, నవంబర్ 3 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం నియోజకవర్గంలో పర్యటించారు.పార్టీ నాయకులు బండారుపల్లి విశ్వేశ్వరరావు మాతృమూర్తి రాజ్యలక్ష్మి ఇటీవల మృతి చెందాటంతో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. విశ్వేశ్వరరావు ఇంటికి వెళ్లి దశదిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులను పరామర్శించారు. అదే విధంగా గ్రామ పార్టీ నాయకులను కలిసి గ్రామంలో జరుగుతున్న వివిధ ప్రభుత్వ కార్యక్రమాలు, పార్టీ నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చర్చించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## అత్తులూరి సుబ్బారావుకు పొట్టి శ్రీరాములు విశిష్ట సేవారత్న అవార్డు

**నరసరావుపేట, నవంబర్ 3 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అత్తులూరి సుబ్బారావుకు పొట్టి శ్రీరాములువిశిష్ట సేవారత్న అవార్డ్



లభించింది. ఆదివారం పొట్టి శ్రీరాములు అభ్యుదయ వేదిక తాడేపల్లిగుడెం ( సిరి మువ్వ సోషల్ సర్వీస్ అండ్ ఆర్ట్ అసోసియేషన్ వారి అవార్డ్స్) వారు నిర్వహించిన కార్యక్రమంలో అవార్డును అత్తులూరి సుబ్బారావుకు ప్రధానం చేసారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ గత 10ఏళ్లలో ఎంతో మందికి సహాయ సహకారాలు వారు అందించారని తెలిపారు. కరోనా సమయంలో సైతం కోవిడ్‌ని లెక్క చేయకుండా జిల్లా వ్యాప్తంగా నిత్యావసరాలు పంపిణీ చేసారని గుర్తు చేసారు. చిన్నారుల వైద్య చికిత్సలు, విద్య కోసం ఎంతో ఆర్థిక సహాయం సుబ్బు అందించే కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని కమిటి సభ్యులు తెలిపారు. అవార్డు గ్రహీత అత్తులూరి సుబ్బారావు మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ప్రోత్సాహం అందించే విధంగా అవార్డును అందించటం సంతోషంగా ఉందన్నారు. అదే విధంగా కమిటి సభ్యులు రామ సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులకు ప్రత్యేక ధన్యవాదాలను సుబ్బు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్దిదారులకు పంపిణీచేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాదపడుతున్నవారికి మెరుగైన వైద్యం పొందేందుకు ముందస్తుగా మంజూరు పత్రాలను స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటిపుల్లారావు పంపిణీచేశారు. పట్టణంలోని తన నివాసంలో ఆదివారం ముగ్గురికి ఈ ముందస్తు ముఖ్యమంత్రి



సహాయనిధి మంజూరు పత్రాలను అందచేశారు. పట్టణంలోని 33వ వార్డుకు చెందిన సారంగి ప్రభుకిరణ్‌కు రూ10లక్షలు, మండలంలోని గణేషునివారిపాలెం గ్రామానికి చెందిన పిన్నింటి రామస్వామికి రూ 1,08,600, దార్ల దీప్తికి రూ 2లక్షల పత్రాలను ప్రత్తిపాటి అందచేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ ఆపదసమయంలో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్నా, చేయించుకోవలసివచ్చిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి కొండంత అండగా నిలుస్తుందని తెలిపారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో ఏ ఒక్కరూ వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదనే ఆశయంతో తన వంతు కృషిచేస్తున్నట్లు ప్రత్తిపాటి తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ ప్రైవేట్ వైద్యశాలలో లక్షలు ఖర్చుచేసి వైద్యం చేయించుకున్న లబ్దిదారులను ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా ముఖ్యమంత్రి సహాయనిధిని అందిస్తున్నామని ప్రత్తిపాటి వివరించారు.

## చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా గుండె వైద్యశిబిరం

- 148 మందికి పరీక్షలు, మందులు ఉచితంగా అందచేత

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** దేహనికి గుండె ప్రధానమైన అవయవమని, అది సక్రమంగా పనిచేసేటట్లు చూసుకోవాల్సిన భాద్యత వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిది అని, గుండె సమస్యలు ఉంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ కాంటినెంటల్ ఆసుపత్రికి చెందిన గుండె వైద్య నిపుణులు డాక్టర్ మెరుగుమాల వంశీ అన్నారు. ఆదివారం నరసరావుపేట రోడ్‌లోని రోటరీ కమ్యూనిటీ హాల్ నందు ఉచిత మెగా గుండె పరీక్షల వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీక్లబ్ వంటి స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో కాంటినెంటల్ హస్పటల్ హైదరాబాద్ వారు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నారని, ప్రజలు ఈ సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు. ఆదివారం జరిగిన ఉచిత గుండె వైద్య శిబిరంలో 148మందికి గుండె ఉచిత పరీక్షలు నిర్వహించి వారికి తగు విధముగా 2డిఎకో, ఈసిజి, ఆర్‌బిఎస్ మొదలనైన ఉచిత పరీక్షలు నిర్వహించి నట్లు



తెలిపారు. రోటరి క్లబ్ ఉపాధ్యక్షులు ఆలేటి ప్రసాద్, కార్యదర్శి ఉప్పుటూరి ప్రసాద్‌లు మాట్లాడుతూ ఈరోజు షుమారు లక్ష రూపాయిలకు పైగా విలువైన మందులను ఉచితంగా అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్లబ్ డైరెక్టర్లు ముత్తినేని వెంకటేశ్వర్లు, తేళ్ల సుబ్బారావు, తేలప్రోలు వీరయ్యచౌదరి, కందిమళ్ల అంజిబాబు డాక్టర్లను,సేవలు అందించిన డాక్టర్ ప్రసన్నలక్ష్మీలను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ మాజీ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కందిమళ్ల వాసుదేవ్, డాక్టర్ సిహెచ్ జ్యోతిర్మయి, డాక్టర్ జె యశ్వని, సౌమిలి, మరియు క్లబ్ డైరెక్టర్లు జాష్టి రంగారావు, చిలుకూరి శ్రీనివాసరావు, కెవి కోటేశ్వరరావు, ముక్తార్ అహ్మద్, తోటకూర వెంకట నారాయణ, ఎన్‌బిజి తిలక్, మానం శ్రీనివాసరావు, యండి యూసఫ్‌ఆలీ, దండా లక్ష్మీనారాయణ, మండవ లక్ష్మీనారాయణ, యం రవీంద్ర, డాక్టర్ పివి సుబ్బారావు, కూనల సత్యనారాయణ, సాయి ఆంజనేయ టుబాకో ఏజెన్సీ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో చిలకలూరిపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలో టాప్‌టెన్‌లో నిలపాలి

**చిలకలూరిపేట,నవంబర్3,ప్రభాతవార్త:** సభ్యత్వ నమోదులో చిలకలూరిపేట నియోజకవర్గాన్ని రాష్ట్రంలో టాప్‌టెన్‌లో నిలపాలన్న



మాజీమంత్రి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి ఆదేశాలకు అనుగుణంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రత్తిపాటి క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన టిడిపి సభ్యత్వ నమోదు, పట్టభద్రుల ఓటర్‌నమోదు కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ సారథ్యంలో కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన భాద్యత మనందరిమీద ఉందని తెలిపారు. రాబోయే ఎన్నికలలో స్థానిక సంస్థలలో పోటీ చేయాలనుకునేవారు, టిడిపి సభ్యత్వం తప్పనిసరి అని అన్నారు. సభ్యత్వం తీసుకుంటే గతంలో టిడిపి ప్రమాదభీమా కేవలం రూ2లక్షలు మాత్రమే ఉండేదని, నేడు రూ 5లక్షలుగాపెంచడం జరిగిందన్నారు. చిలకలూరిపేట పట్టణంలో 38వార్డులు ఉన్నాయని, ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం కోసం పార్టీ నుంచి 15-20 మంది క్రియాశీలక సభ్యులు వస్తారన్నారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు కలసి రాబోయే 45 రోజులలో రికార్డుస్థాయిలో సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు. అదే విధంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా ఎమ్మెల్సీ ఓటర్‌నమోదు కార్యక్రమం కూడా చురుకుగా చేపట్టాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి మదన్‌మోహన్, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ ఎస్ఎస్ సుభాని, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, క్లస్టర్ ఇన్‌చార్జి కందుల రమణ, టిడిపి నాయకులు ముల్లా కరిముల్లా, మద్దిబోయిన శివ, మారెళ్ల అప్పారావు, అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నాగుల చవితికి ఏర్పాట్లు పూర్తి

-కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు

**పొన్నూరు, నవంబర్ 3,ప్రభాతవార్త:** మండల పరిధిలోని కట్టెంపూడి అడ్డరోడ్డు వద్ద వేంచేసియున్న శ్రీ నాగేంద్రస్వామి దేవాలయం(పుట్ట) దేవాలయంలో నాగుల చవితి సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. 5వ తేదీ నాగుల చవితి సందర్భంగా భక్తులు వేకువ జామునుంచే దేవాలయానికి వచ్చి



ప్రత్యేక పూజల్లో పాల్గొనే అవకాశాలున్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేశామన్నారు. భక్తులు క్యూ లైన్లలో ఎక్కువసేపు నిరీక్షించకుండా ఉండేవిధంగా కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. భక్తులు కూడా దేవాలయం సిబ్బందికి సహకరించి ప్రశాంతంగా స్వామివారి దర్శనం చేసుకొనేవిధంగా ఉండాలన్నారు. భక్తులకు తాగునీరు, ప్రసాదాల వితరణ తదితరాలకు ఏర్పాట్లు చేశామన్నారు. కట్టెంపూడి గ్రామ పెద్దలతో మాట్లాడి వారి సలహాలు, సూచనలు తీసుకోవడం జరిగిందన్నారు. దేవాలయం జీబిసి రోడ్డుకు ఆనుకొని ఉండడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని పోలీసువారిని కోరినట్లు చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ఆశీస్సులు పొందాలని కోరారు.

## గుంటూరు నగరానికి ఏవిధంగానూ ఉపయోగపడని రాజధాని

**గుంటూరు కల్చరల్,నవంబర్ 3,ప్రభాతవార్త :** పేరుకే గుంటూరు జిల్లాలో రాజధాని ఉందని అభివృద్ధి మాత్రం ఇతర జిల్లాలకే పరిమితం అవుతుందని రాజధాని మూలంగా గుంటూరు నగరానికి ఏం ఉపయోగం ఉండడం లేదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.ఎన్నో సమస్యలతో కునారిల్లుతున్నా గుంటూరు నగరవాసులు ఎంతో ఓర్పుతో భరిస్తున్నా అధికారులు,పాలకులకు పట్టడం లేదని అవగాహన సంస్థ విమర్శిస్తుంది.రాజధాని ప్రాంత ఉద్యోగులు కూడా గుంటూరులో ఉండరని అందరూ విజయవాడకే తరలి పోతారని మొత్తంమీద గుంటూరు నగరాన్ని నిర్లక్ష్యం చేయబడుతుందన్నారు.

